TIMES OF VARTHA (15-03-24)_times of varha main (13-2).qxd 3/15/2024 5:58 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 15 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 250 | పేజీలు 08 | వెల : 6/-


## మల్కాజిగిరి బరిలో
# రాగిడి లక్ష్మారెడ్డి






- ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు
- ఇప్పటికి 11 స్థానాలు ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగే మరో ఇద్దరు అభ్యర్థులను బీఆర్ఎస్ ఖరారు చేసింది. మాల్కాజిగిరి స్థానాన్ని రాగిడి లక్ష్మారెడ్డికి, ఆదిలాబాద్‌ను ఆత్రం సక్కుకు కేటాయించినట్టు పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ప్రకటించారు. వీరితో కలిపి ఇప్పటి వరకు 11 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తన నివాసంలో కేసీఆర్ గురువారం ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. మాజీ మంత్రులు జోగు రామన్న, సముద్రాల వేణుగోపాలాచారి, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్‌జాదవ్, పార్టీ నేతలు రవీందర్‌రావు, లోలం శ్యాంసుందర్ తదితరులతో సమావేశమైన కేసీఆర్ ఆదిలాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని రాజకీయ, సామాజిక అంశాలతోపాటు క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై ఆరాతీశారు.

## అభ్యర్థులు పార్టీలు మారినంత మాత్రాన
# ఓటర్ల మనోగతం మారుతుందా?

- ధనబలంతో ప్రజాస్వామ్యం ఖూనీ.. నీతిమంతులకు దూరమౌతున్న ఎన్నికలు?
- ఫ్లాష్ సర్వే ద్వారా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల ఎంపిక
- త్రిముఖపోటీలో రసవత్తర ఎన్నికలు.. ఏరులై పారనున్న మద్యం, ముక్క, బుక్క నోటు..?





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

17వ లోకసభ జూన్ 16న ముగియనున్నది. 18వ లోకసభ ఎన్నికలను సజవుగా జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌లో ఇద్దరి సభ్యులను నియమిస్తూ ఆగమేఘాల మీద గురువారం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టు శుక్రవారం నిర్ణయం తీసుకోనున్న నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. శుక్రవారం ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుందో లేకపోతే హోలీ పండుగ అనంతరం ఎన్నికల నగార మ్రోగనున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వం "వన్ నేషన్.. వన్ ఎలక్షన్ " అన్న నినాదం చర్చాశనీయమైనది. ఈ నేపద్యంలో భారతదేశం ప్రజాస్వామ్యం. లౌకికవాద పరిరక్షణ దేశంగా ప్రపంచ దేశాల్లోనే గుర్తింపు పొందింది. ఏ రాజకీయ పార్టీ అయినా అధికార పార్టీగా మారినప్పుడు బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యయుతంగా పరిపాలించాల్సి ఉంటుంది. అందుకు విరుద్ధంగా వారిలో అధికారదర్పం తొడకిసలాడటంతో నియంతృత దోరణితో ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పరిపాలించడం, విపక్షాల గొంతును తొక్కేందుకు ఎదురుదాడులకు దిగడంతో వారు క్రమేణ ప్రజల వ్యతిరేకతను ఎన్నికల సమయంలో మూటగట్టుకోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక అధికారపక్షం, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడంతో ప్రజల సమస్యలు మరుగున పడుతున్నాయని రాజకీయ సేఫలాజిస్టులో అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా భారత దేశంలోనే క్రమశిక్షణకు పేరుగా, అంచలంచలుగా ప్రజలలో ఎదిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ, పార్టీ లక్ష్యాలను ప్రజల్లో తీసుకువెళ్లేందుకు దశాబ్దల తరబడి కృషిచేస్తూ సర్వస్వం పార్టీ కోసం త్యాగం చేసిన నాయకులు ఎందరో. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు వచ్చినప్పుడల్లా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు జంపింగ్ జపాంగుల్లా అవతారం ఎత్తడం, వారు కలిగి ఉన్న ధన బలం, కండ బలం కలిగి, కనీసం బిజెపిలో సభ్యత్వంలేని నాయకులకు బిజెపి జాతీయ నాయకత్వం వారికి టికెట్ కేటాయించడంతో కింది స్థాయి నాయకత్వంలో ఏర్పడే అసంతృప్తిని గ్రహించలేకపోతున్నారన్న వాదన

మిగతా 8లో..

## టీఎస్ స్థానంలో.. ఇక టీజీ




- నేటి నుంచి టీజీ పేరుతో వాహన రిజిస్ట్రేషన్లు
- రాష్ట్రవ్యాప్తంగా టీజీ 0001 నుంచి ప్రారంభం
- కొత్త వాహనాలకే ఈ రిజిస్ట్రేషన్
- యథావిధిగా ఏపీ, టీఎస్ నంబర్ ప్లేట్లు..
- సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన రవాణాశాఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నేటి నుంచి వాహనాల రిజిస్ట్రేషన్స్ టీజీ పేరుతో జరగనున్నాయి. ఇందుకు సంబంధించి గెజిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో శుక్రవారం ఉదయం నుంచే టీజీ 0001 సీరిస్ పేరిట వాహనాల రిజిస్ట్రేషన్లు కానున్నాయి. ఆయా జిల్లాలకు కేటాయించిన కోడ్‌తో (33 జిల్లాలు..టీజీ-01 నుంచి టీజీ-38) ఈ వాహన రిజిస్ట్రేషన్లు జరగనున్నాయి. ఇప్పటివరకు టీఎస్ పేరిట జరిగిన వాహనాలు యథావిధిగా కొనసాగుతాయి. నూతన వాహనాలకే టీజీ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఇందుకు సంబంధించి రవాణాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అందుకోసం ఆ శాఖ గురువారం సాయంత్రం 4గంటల తర్వాత అన్ని రవాణా సర్వీసులను నిలిపివేసింది. అనంతరం సాఫ్ట్‌వేర్‌లో టీఎస్ స్థానంలో టీజీగా మార్చే పనులు చేపట్టింది. ఆ మేరకు కావాల్సిన సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ చేసి.. ట్రయల్ రన్ కూడా నిర్వహించింది. ట్రయల్ రన్ సక్సెస్‌ను బట్టి నేటి నుంచి అమల్లోకి తీసుకురానుంది.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గత ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలపై వరుస సమీక్షలు చేస్తూ.. అవసరమైన చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో వాహన రిజిస్ట్రేషన్లకు టీఎస్ కాకుండా టీజీగా మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. 2014 జూన్ 2 తర్వాత అప్పటి ప్రభుత్వం కొత్త వాహనాలకు టీఎస్ పేరుతో వాహన రిజిస్ట్రేషన్లకు అనుమతించింది. దీనిపై అప్పట్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికీ గత ప్రభుత్వం

మిగతా 8లో..

# జమిలిపై నివేదిక

- రాజ్యాంగ సవరణలు అవసరమని సూచన
- రాష్ట్రపతికి సమర్పించిన కోవింద్ కమిటీ
- రెండంచెలుగా ఎన్నికలు తొలుత లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు
- ఆ తర్వాత వంద రోజుల్లో స్థానిక సంస్థలకు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



న్యూఢిల్లీ : జమిలి జరగాలంటే ముందుగా లోక్‌సభకు, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సూచించింది. ఆ తర్వాత 100 రోజులలో స్థానిక సంస్థలైన పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరపవచ్చునని తెలిపింది. అవిశ్వాస తీర్మానం కారణంగా ప్రభుత్వం పతనమైనా, వేరే ఏ ఇతర పార్టీ లేదా కూటమికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సంఖ్యాబలం లేకపోయినా చట్టసభ పదవీకాలంలో (ఐదు సంవత్సరాలు) మిగిలిన కాలానికి ఎన్నికలు జరపాలని కమిటీ సూచన చేసింది. అప్పుడే జమిలి ఎన్నికలు సాధ్యపడతాయని స్పష్టం చేసింది.

### ముందస్తు ప్రణాళికలు అవసరం

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది, పరికరాలు, భద్రతా దళాల కోసం ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంటుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకే ఓటర్ల జాబితాను రూపొందించే విషయంలో రాష్ట్రాల ఎన్నికల అధికారులతో చర్చించాలని, ఓటరు గుర్తింపు కార్డులను కూడా జారీ చేయాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచడానికి, ఓటర్లలో విశ్వాసాన్ని కల్పించడానికి జమిలి ఎన్నికలు దోహదపడతాయని తెలిపింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఓటర్లకు కూడా వెసులుబాటు ఉంటుందని చెప్పింది. జమిలి ఎన్నికలపై కోవింద్ కమిటీ సుమారు 191 రోజులు అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో సంప్రదింపులు జరిపింది. జమిలి ఎన్నికలపై దేశంలోని 47 రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు తెలపగా 32 పార్టీలు మద్దతు తెలిపాయి. కమిటీకి ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన వారి నుంచి 21,558 సూచనలు అందాయి. వీరిలో 80 శాతం మంది జమిలి ఎన్నికలను సమర్థించారని కమిటీ తెలిపింది.

### 2029లోనే జమిలి ఎన్నికలు

సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏర్పడే నూతన ప్రభుత్వం కోవింద్ కమిటీ సిఫార్సులను ఆమోదించి, వెంటనే వాటికి అనుగుణంగా చర్యలు ప్రారంభించిన పక్షంలో 2029లో తొలిసారి దేశంలో జమిలి ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2024 జూన్, 2029 మే మధ్య కాలంలో శాసనసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాలు తమ చట్టసభల పదవీకాలం 18వ లోక్‌సభతో పాటే ముగిసేలా చూసుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల కొన్ని రాష్ట్రాల శాసనసభల పదవీకాలం ఐదు సంవత్సరాల కంటే తక్కువగానే ఉంటుంది. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో 2026లో, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో 2027లో, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలలో 2028లో శాసనసభలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటన్నింటి పదవీకాలం 2029లో 18వ లోక్‌సభ పదవీకాలంతో పాటే ముగిసేలా చూసుకోవాలి.

వెంటనే సన్నాహాలు ప్రారంభించాలి

'కేంద్రంలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ఎక్కడ తొలి అడుగు వేయాలో నిర్ణయించుకోవాలి. 2029లో జమిలి ఎన్నికలు జరపాలంటే సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత వెంటనే సన్నాహాలు మొదలు పెట్టాలి. ఒకవేళ 2034లో జమిలి ఎన్నికలు జరపాలని అనుకుంటే మాత్రం 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రయత్నాలు మొదలు పెట్టాలి' అని కమిటీ సభ్యుడొకరు తెలిపారు. ప్రయత్నాలు ఎక్కడ మొదలు పెట్టాలో కమిటీ చెప్పదని, ఫార్ములాను మాత్రమే ప్రతిపాదిస్తామని ఆయన అన్నారు. అవిశ్వాస తీర్మానం, హంగ్ సభ లేదా ఏ ఇతర కారణం వల్ల అయినా పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ ముందుగానే రద్దు అయితే ఒకేసారి ఎన్నికల నిర్వహణకు విఘాతం కలగకుండా చూసుకోవాలని కమిటీ సూచించింది. మిగిలిన పదవీకాలానికి మాత్రమే చట్టసభకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

### రాజ్యాంగ సవరణలు అవసరం

ఒకే ఓటర్ల జాబితా, ఒకే ఓటరు గుర్తింపు కార్డు తయారు చేయాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 325ను సవరించాల్సి ఉంటుందని కమిటీ సిఫార్సు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల కమిషన్లను సంప్రదించాలని సూచించింది. ఇక మున్సిపల్, పంచాయతీ ఎన్నికలను ఒకేసారి జరపాలంటే ఆర్టికల్ 324-ఏను సవరించాలని, దీనిపై పార్లమెంటులో చట్టాన్ని తీసుకురావాలని తెలిపింది. 'వేగవంతమైన అభివృద్ధి దిశగా సుపరిపాలన సాగించాలంటే స్థిరత్వం అవసరం. అస్థిరత కారణంగా పరిపాలన స్తంభిస్తుంది. మూడంచెల ప్రభుత్వంలో లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరపాలన్న కమిటీ సూచన పరిపాలనను మెరుగుపరుస్తుంది' అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### కశ్యప్ ప్రతిపాదనకు 'నో'

జమిలి ఎన్నికల నిర్వహణలో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు గత సంవత్సరం సెప్టెంబర్ 2న కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో గతంలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన గులాం నబీ ఆజాద్, ఆర్థిక సంఘం మాజీ ఛైర్‌పర్సన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజరు కొఠారి సభ్యులుగా ఉన్నారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ విషయంలో జర్మనీ మోడల్‌ను అనుసరించాలని కమిటీ సభ్యుడైన కశ్యప్ సూచించారు. ఈ పద్ధతి ప్రకారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాలంటే ముందుగా ప్రత్యామ్నాయ నేతనో లేదా ప్రభుత్వాన్నో సూచించాల్సి ఉంటుంది. అయితే కశ్యప్ ప్రతిపాదనతో కమిటీ ఏకీభవించలేదు. అవిశ్వాస తీర్మానం విషయంలో ప్రస్తుతం అమలులో ఉన్న విధానాన్నే కొనసాగించాలని, అందులో ఎలాంటి మార్పులు అవసరం లేదని కమిటీ అభిప్రాయపడింది.

TIMES OF VARTHA (15-03-24)_times of varha main (13-2).qxd 3/15/2024 5:58 AM Page 2



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



- ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం
- విద్యార్థులలో వేల్లి విరిసిన ఆనందం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్రను పోషించడంతో విద్యార్థుల్లో నూతన ఆనందం వెల్లి విరిసింది. హెచ్ఎంగా పూజారి రేణు శ్రీ, ఉపాధ్యాయులుగా సాయి ప్రీతి, కావ్య, శృతి, సాత్విక, అన్వేష్ , రాజ్ కుమార్, యుగంధర్, అభి, అనుపాల్, శివ, కొండేటి చిన్న లు చక్కని ప్రతిభ కనబర్చడంతో హెచ్ఎం సాదు రమేష్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో లక్ష్యాలను ఏర్పరచుకొని విద్యను అభ్యసించాలని సూచించారు. ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి తండ్రులను ఉపాధ్యాయులను సంతోషపరచాలన్నారు. మనం విద్యను అభ్యసించిన పాఠశాలలను, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఎప్పటికీ గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి నరసయ్య, బ్యాలా బ్యాట్రిస్, రాజకుమారి, తిరుమల, అనిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధితో సాధికారత సాధించాలి

- ఉత్తమ ఎంటర్ప్రైజర్లకు ఘన సన్మానం
- మహిళలందరూ ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి
- డిఆర్డిఎ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి









టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, సాధికారత సాధించాలని డిఆర్డిఎ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో రాణి రుద్రమదేవి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్యదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు సెర్ప్ సిబ్బంది సలహాలు సూచనలతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని పెంపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి మహిళ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషిచేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రాయితీ రుణాలైన పిఎం ఎఫ్ఎంఈ, పిఎంఈజీపి, న్యూ ఎంటర్ప్రైజెస్ మొదలగు కార్యక్రమాలలో జిల్లాలోనే అత్యధికంగా నిర్వహిస్తున్న వర్ధన్నపేట మండలం ఇల్లంద, గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామాల నుండి బెస్ట్ ఎంటర్ప్రైనర్లుగా మోడం కవిత, సరోజనలను ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రం అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు అరుంధతి, అడిషనల్ డీఆర్ డీఓ రేణుకా దేవి, డీపీఎంలు సరిత, భవాని, నీలవేణి, అనిత, ఆర్ఎం సైదిరెడ్డి, ఓఎంఎస్ అధ్యక్షురాలు అరుణ, ఏపీఎంలు సురేష్, ప్రేమ్ రాజ్, సుధాకర్, ధర్మేందర్, సీసీలు గడ్డి అశోక్, గోలి కొమురయ్య, మహిళా వివిధ మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణంగా ఒంటిపూట బడులు నిర్వహించాలి

టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు
చంద్రగిరి సునిల్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



తీవ్రమైన ఎండలు, ఉష్ణోగ్రతలు పెరిగిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విద్యాశాఖ జీవో నిబంధనల మేరకు ఈనెల 15వ తేదీ నుండి అన్ని ప్రైవేట్ పాఠశాలలలో సంపూర్ణంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ... గత నెల ఫిబ్రవరి నుండే విపరీతమైన ఎండలు, ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగిన కారణంగా, ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనల ప్రకారం మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చల్లని నీరు, ఫ్యాన్ వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వడదెబ్బ తగలకుండ, డీహైడ్రేషన్ కు గురికాకుండా, సంబంధిత యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంటిపూట బడుల విధానం విద్యార్థులకు మాత్రమే ఇచ్చే యాజమాన్యాలు, ఎండల తీవ్రత దృష్ట్యా యాజమాన్యాలు మానవతా దృక్పథంతో విద్యార్థులకు మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులను క్యాంపెనింగ్ పేరుతో ఎండలో తిప్పి, హింసించే ప్రైవేటు విద్యాసంస్థల పైన, యజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి, ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకునే విధంగా రాష్ట్రకమిటీ, షబ్బీర్ అలీ అదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా టిపిటిఎఫ్ ఆందోళనలను చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు అనిల్, సల్మాన్, అశోక్, కృష్ణారెడ్డి, స్రవంతి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షనీయం

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు
చేడే వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్







తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా ఆర్యవైశ్యులను కార్పొరేషన్గా ప్రకటించటంపై హర్షణీయమని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి మండల ఆర్యవైశ్య సంఘం తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వారికి లబ్ధి చేకూరుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఆర్యవైశ్యులను పట్టించుకున్న పాపాన లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల్లోనే ఆర్యవైశ్యులను గుర్తించడంపై ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, గుర్రం పూర్ణచంద్రరావు, పి గోపి, తెల్లాకుల శ్రీనివాసరావు, విశాలాక్షి బాబు, వి సీతారాములు, కే శ్రీను, సిహెచ్ సాయి బాబా, రంగా జనార్దన్, ఎం రవి, చెన్నా సుధీర్, చిన్న భాను, బచ్చు వెంకటేశ్వర్లు, ఏ చింటూ, అనుమోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో మండల సోమయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందగా సమాచారం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణిగంటి కమలాకర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులైన మండల జనార్ధన్, మండల శ్రీనువాసులను పరామర్శించి, ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ ఆదామ్, శ్రీను, బోల్లు యాకన్న, కండ్ల మహేశ్వర గౌడ సంఘం అధ్యక్షులు గాడిపెల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం యొక్క అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెల్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆయన శాలువతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తుందని, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేష్, నర్సిములు, మహమ్మద్ హుస్సేన్, ఎం.ఏ. రఫిక్, పుష్ప, మహమ్మద్ ఇసాక్, మెహ్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ లో రెండు కోట్ల రూపాయల నిధుల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజవర్గ ప్రజల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ, పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో రివ్యూ నిర్వహించిన సీఎస్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్గా ఉంటారన్నారు. గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫార్మలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్యకు కేటాయించాల్సి ఉంటుందని, డి ఎం ఎఫ్ టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాల న్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పురుషోత్తం, ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (15-03-24)_times of varha main (13-2).qxd 3/15/2024 5:58 AM Page 3



# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**ఏజెన్సీ చట్టాన్ని ఒక పక్కాగా అమలు చేస్తాం**

**అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం**

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



రానున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేలా ముందస్తు ప్రణాళి కలతో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాసులు, ఐజీ తెలిపారు. గురువారం ఆయన పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే.శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ లు పుష్పగుచ్చం అందించి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. సిపి స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలు, తదితర అంశాలపై సిబ్బంది అడిగి తెలుసుకొని, తగ్గు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. కమీషనరేట్ పరిధిలో కొన్ని ప్రాంతాలలో మావోయిస్టుల ప్రభావం ఉన్నందున సరిహద్దు జిల్లాల పోలీస్ యంత్రాంగం, మహారాష్ట్ర పోలీస్ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపి, ఎన్నికల్లో శాంతిభద్రలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు తీసు కోవడం జరుగుతుందని, ఇప్పటికే డ్రోన్ లతో సమస్యాత్మక ప్రాంతాలను పర్యవేక్షించామని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామన్నారు. త్వరలోనే కమిషనరేట్ పరిధిలో పోలీస్ యంత్రాంగానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక తనిఖీ కేంద్రాలు సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో గతంలో 53 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించామని, మారిన పరిస్థితుల నేపథ్యంలో మరల పునఃసమ క్షించుకొని సమస్యాత్మక కేంద్రాల సంఖ్యను పెంపొందించు కోవడం, తగ్గించుకోవడం చేసుకొని, దానికి అనుకూలంగా ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు గ్రామలలో కార్డన్ సెర్చ్ లు నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 35 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, వాటిల్లో రెండు వాహనాలు అనుమానా స్పదంగా ఉన్నాయని, వాహన యజమానులకు వారి వాహనాలు వారికి అందజేయడం జరుగుతుందనన్నారు. భూ మాఫియాపై ప్రత్యేక దృష్టి సారించామని, రెవెన్యూ, అటవీశాఖ అధికారుల సమన్వయంతో పత్రాలను పరిశీలించి, నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు చేపతున్నామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే భూమాఫియా దారులపై కఠిన చర్యలు చేపడుతామని, ముఖ్యంగా కమీషనరేట్ పరిది లో 1/70 ఏజెన్సీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని, చట్టానికి ఎవరు విఘాతం కలిగించిన ఎంతటి వారైనా ఉ పేక్షించేది లేదని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక, రేషన్ బియ్యం, మత్తు పదార్థాల దందాలపై ఉక్కు పాదం మోపి, నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



స్థానిక చిన్నగూడూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశ వేడుకలను నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వీడ్కోలు ఇచ్చారు. విద్యార్థిని విద్యార్థులు గురువులతో వారికున్న సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ. భవిష్యత్తులో మంచి లక్ష్యంతో ముందుకు సాగుతామని పిల్లల చెప్పారు. ఉపాధ్యాయులు పిల్లలతో ఉన్న తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఎన్ రవికుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు బాగా రాసి 10/10 జీపీఏ సాధించి, పై తరగతులను చదివి,తర్వాత నైతిక విలువలను అలవర్చుకొని,మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. జీవితంలో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సమాజానికి, గురువులకి,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఎ రెహమాన్,సతీష్ రెడ్డి,రేణుకా దేవి,శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి,పుష్పలీల,కొలిపాక శ్రీనివాస్,సోను ,సతీష్ కుమార్,శ్రీలత నాగూర్ మీరా,లు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసి, పార్టీ జెండా ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



కూకట్ పల్లి ,5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కేబీహెచ్బీ కాలనీ 3వ ఫేస్ టెంపుల్ బస్ స్టాప్‌లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సామాన్యుల కష్టాలను తీర్చటానికి పుట్టిన పార్టీ జనసేన పార్టీ అన్నారు. అనంతరం కేక్ కటింగ్ , మొక్కల పంపిణీ కార్యక్రమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన పార్టీ డివిజన్ నాయకులు, కోఆర్డినేటర్లు ,వీర మహిళలు, జన సైనికులు పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు**

**అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) డేవిడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అధికారులను ఆదేశించారు. గురువారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పది పరీక్షలకు (49) సెంటర్లలో బాయ్స్ (4239), గర్ల్స్ (3952), మొత్తం (8191) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నార న్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు సందేహాల నివృత్తికి 9849761012, 9490556656 కంట్రోల్ రూం నంబర్ల లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బి. రామారావు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సిపి కి వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



చెన్నూరు ప్రజాజ్యోతి పత్రిక రిపోర్టర్ వెంకటేష్ పై దాడి చేసిన దుండగులను పట్టుకుని, వారిని కఠినంగా శిక్షించాలని మందమర్రి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ విచ్చేసిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు లకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ, పత్రిక విలేకరులు నిరంతరం ప్రజా సమస్యలపై కథనాలు వార్తలు రాస్తుంటారని వారిపై రాజకీయ నాయకులు కక్షగట్టి ఇలాంటి దాడులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటివి తగవని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పత్రిక విలేకరులు కీలక పాత్ర పోషిస్తూంటారని తెలిపారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రజల సమస్యలు వెలుగులోకి తెస్తేనే ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. జర్నలిస్టు వెంకటేష్ పైన దాడి పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని, అదేవి ధంగా మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## డా. కమలాకర్ మెడికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లో పంచ కిడ్నీ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రపంచ కిడ్నీ దినోత్స వాన్ని పురస్కరించుకొని రామ్ దేవ్ రావు హాస్పిటల్ నందు వైద్యులు ,రోగులు రోగులు అటెండర్లుతో కలిసి ప్రపంచ కిడ్ని దినోత్సవం జరుపుకున్నారు. ఈ కిడ్నీ దినోత్సవాన్ని డాక్టర్ కమలాకర్ మెడికల్ డైరెక్టర్ ఆధ్వర్యం లో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయ దేవి రామ్ దేవ్ రావు గైనిక్ హెడ్ మాంట్లాడుతూ ఈ కిడ్నీ రోగులు ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే కనుక ఈ కిడ్నీ సమస్యలు రాకుండా ఉంటాయి, అని తెలియ పరిచారు. ఈ సందర్భంగా డైటిషియన్ అఖిల మాట్లాడుతూ కిడ్నీ రోగులు ఎటువంటి డైట్ తీసకోవాలి అని వివరించారు. వారి టీమ్ మెంబెర్ అయిన గ్లోరి ఎవాంజలిన్, సంజన పవర్ పాయింట్ ప్రజెంటే షన్ చేశారు. ఈ ప్రజెంటేషన్ చాలా ఉపయోగ కరంగా ఉంది అని పెషెంట్ పెషెంట్ కుటుంబ సభ్యులు అందరూ కూడా తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ సుపరెండెంట్ మేరి మేడం మాట్లాడుతు. డయాలిసిస్ రోగులు యొక్క నర్సింగ్ కేర్ ముఖ్య ఉద్యేశ్యం గురించి మాట్లాడారు. డయాలిసిస్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మాట్లాడారు ఇది కూడా చాల ఉ పయోగ కరంగా ఉంది అని పలువురు ప్రశంసించారు. డాక్టర్. యోబు సీఈఓ. మాట్లాడుతూ. కిడ్నీ పెషెంట్ కుటుంబ సభ్యులు సహకారం చాలా అవసరం. అని వారి సహకారం తోనే డయలైసిస్ పేషెంట్స్ మనుగడ సాగించగలుగుతారు అని వివరించారు. ఈ సందంగాం కార్యక్రమం లో డాక్టర్ ఛాయ దేవి, మేరి డెవిడ్ నర్సింగ్ సంపరెండెంట్, అఖిల డైటీష్టియన్ సిస్టర్ శోభ ఐసియు ఇచార్చి, మెడికల్ అధికారి డాక్టర్ రంగనాథ్ , డాక్టర్ లావణ్య, డాక్టర్ రాఘవేంద్ర ,భగవాన్ మహావీర్ డయలైసిన్ సెంటర్, స్టాఫ్ అడ్మినిస్ట్రేటివ్ మెంబెర్స్ పాల్గొన్నారు. ఎబెల్, కృష్ణ, స్వప్న, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు..

## సిపితో ఏరియా జిఎం సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐజీ తో సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సమావేశమ య్యారు. గురు వారం పర్యటనలో భాగంగా పట్టణానికి విచ్చేసిన ఆయనను ఏరియా జిఎం కార్యాల యంలో ఏరియా జిఎం ఏ మనోహర్ మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను అందించి, ఘనం గా స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజ శేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలోనే

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



కేంద్ర ప్రభుత్వం క్రీడా, యువజన శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన క్యాంపెయిన్ మేరా పెహల ఓట్ దేశ్ కే లియే కార్యక్రమంలో భాగంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ కే. జోష్నప్రభ అధ్యక్షతన ఈ నెల 6 నుండి 14 వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహనపై పలు కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పిఓ డాక్టర్ ఎస్.కె జహీదా బేగం నేతృత్వంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన డం జరిగింది. ఇందులో భాగంగా ఓటు యొక్క ప్రాముఖ్యతను మనం వినియోగించుకునే ఓటు హక్కు దేశానికి ఏ విధంగా ఉ పయోగపడుతుందో వివరించడం ఓటర్స్ ప్రతిజ్ఞ, సెల్ఫీ విత్ ఓటర్స్ లోగో, రీల్స్ ఆన్ ఓటర్స్ అవేర్నెస్, ఓటర్ల విశిష్టతపై పాటలు ఉపన్యాసాలు వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పలు పోటీ అంశాలను మై జీఓవి వెబ్సైట్ లో పొందుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూకి, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ఏలేందర్, డాక్టర్ ఆదాము తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మీద ముంబైకి రైలు సౌకర్యం కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సిర్పూర్ కాగజ్ నగర్ నుండి కరీంనగర్ మీదుగా ముంబైకి రైలు సౌకర్యం కల్పించాలని బెల్లంపల్లి అఖిలపక్షం ప్రచార కార్యదర్శి, రేవంత్ రెడ్డి సైన్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల వాసులకి నేరుగా ముంబైకి రైలు సౌకర్యం లేదన్నారు. కరీంనగర్, పెద్దపల్లి, అదిలాబాద్, నిజమాబాద్ ప్రాంత ఎంపీలు స్పందించి సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి వయా పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల్, నిజమాబాద్, బాసర, నాందేడ్, షిరిడి, నాసిక్ ల మీదుగా కరీంనగర్ సూపర్ ఫాస్ట్ పేరుతో ప్రతిరోజు రైలు నడపాలని ఆయన కోరారు. అదేవిధంగా కరోనా నుండి సీనియర్ సిటిజన్ లకు రైల్వే శాఖ రాయతీతో టికెట్ మంజూరు చేయడం నిలిపివేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఖజీపేట నుంచి అజ్ని మీదుగా నాగపూర్ కి వెళ్లే ప్యాసింజర్ రైలు రద్దు వల్ల సేవాగ్రం లో వైద్య సహాయానికి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యంకై రైల్వే అధికారులు నాగ్ పూర్ ప్యాసింజర్ రైలును పునర్ ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా సూపర్ ఫాస్ట్ రైళ్లకు జనరల్ బోగీలు తక్కువ ఉండటం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, టికెట్ తీసుకునే ప్రతి ప్రయాణికునికి సీటు చూపించే బాధ్యత రైల్వే శాఖ దని, సూపర్ ఫాస్ట్ రైలులో లో జనరల్ బోగీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జన సాదారణ రైలు పేరుతో రైలు నడుపుతున్న రైల్వే శాఖ, సాధారణ ప్రయాణికులకు ప్రాధాన్యత ఇవ్వక, రిజర్వేషన్లు బోగీలు ఏర్పాటు చేయడం ఎందుకని, అలాంటప్పుడు జన సాధారణ రైలు అని పేరు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. అదేవిధంగా సికింద్రాబాద్ నుండి కాజీపేట, బెల్లంపల్లి, బల్లార్షా మీదుగా నాగపూర్ వరకు వందే భారత్ రైలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## నూతన సిఐ,ఎస్ఐలను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మందమర్రి సర్కిల్ నూతన సిఐ గా కే శశిధర్ రెడ్డి, పట్టణ నూతన ఎస్ఐ గా ఎస్ రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించినందున వారి ఇరువురని గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామచందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు వారిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమరయ్య, పొన్నారం మాజీ సర్పంచ్ నర్సింగోజి తిరుపతి, గోదారి రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధం జనార్దన్, ఎగుడ రాయమల్లు, పెద్దపల్లి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని ప్రాణహిత కాలనీ 1,2 అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పట్ల పోషక విలువల పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ అభియాన్,ఇంటింటా పోషణ సంబరాలను పట్టణంలో విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు పోషక ఆహార లోపంతో,రక్తహీనత, పోషక లోపం కారణాల వల్ల కొన్ని సందర్భాలలో గర్భస్రావంతో గర్భిణీ స్త్రీలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వివరించారు. వైద్యులు సూచించిన మందుల తోపాటు ప్రకృతి సిద్ధంగా లభించే పోషక విలువలు కలిగిన రాగులు సజ్జలు, జొన్నలు, కర్రలు, గోధుమలు మొదలైన చిరుధాన్యాలను సైతం ఆహారంగా తీసుకోవాలని,తద్వారా రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని వివరించారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పాలు, గుడ్డు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని,పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కే భాగ్యలక్ష్మి,ఆర్ పద్మ, గర్భిణీ స్త్రీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్

### కుటుంబ సమేతంగా పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సరోజ దంపతులు, వారి తనయుడు గడ్డం వంశీకృష్ణ లు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, క్యాంపు కార్యాలయంలోకి గృహప్రవేశం చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాంపు కార్యాలయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహడ్ గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ మండల నాయకులు బొల్లం నరేష్ కవిత కుమార్తె బొల్లం భవ్యశ్రీ పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ఆదేశానుసారం తుంగతుర్తి నియోజకవర్గ ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి,ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జైపాల్ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,యూత్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,మండల ఎస్టీ అధ్యక్షులు నాగు నాయక్,మండల కార్యదర్శి శిగ రవికుమార్,బింగి కృష్ణమూర్తి,కూరాకుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



# సృష్టి పాఠశాలను సీజ్ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



జిల్లాలోని నస్పూర్ మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సృష్టి పాఠశాలపై చర్యలు తీసుకొని, పాఠశాలను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సృష్టి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిఓ ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా, ఒకే భవనంలో ఇల్లు, స్కూలు, హాస్టల్, కోచింగ్ సెంటర్ లు నిర్వహిస్తూ, అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నారని,పాఠశాల భవనానికి ఫైర్, సేఫ్టీ యంత్రాలు సైతం సరిగా లేవన్నారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసం కోసం క్రీడా మైదానం సైతం లేదని, విద్యార్థి రక్షణకు భవనం ప్రహరీ గోడకు గ్రిల్స్ సైతం లేవని, విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కనీస సౌకర్యాలు లేకుండా నడిపిస్తూ, విద్యను వ్యాపారం చేస్తూ ధనర్జనే ధ్యేయంగా దోచుకుంటూ,పాఠశాలను నడిపిస్తున్నారన్నారు. పాఠశాల యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న విద్య శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, సృష్టి పాఠశాల ఇస్తున్న లావాదేవీలకు లాలూచీపడి, వారి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తక్షణమే సంబంధిత అధికారులు పాఠశాలపై తగ్గు విచారణ జరిపి, చర్యలు తీసుకొని,పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజెఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చల ప్రవీణ్ కుమార్,ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, బిసివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యం కోసమే బిసి మహా పాదయాత్ర

### చట్టసభల్లో బి.సి వాటా సాధనే లక్ష్యంగా 14రోజులుగా పాదయాత్ర

### చట్టసభల్లో బి.సి ల వాటా కోసం ఐక్యం అవండి

### ఆల్ ఇండియా ఒబిసి నాయకుల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త, సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ఆల్ ఇండియా ఒబిసి ఆధ్వర్యంలో గత 14 రోజులుగా కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర 300 కిలోమీటర్లు పూర్తి చేసుకొని గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం కు చేరుకుంది. బి.సి సంఘం నాయకులు కరపత్రాలు పంచి, పాటలతో ప్రచారం చేశారు. ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజలు ప్రసంగం చేశారు. వంద కులాలుగా, వంద వర్గాలుగా విడిపోయి నిత్యం శ్రమ చేస్తూ జీవించే సబ్బండ కులాలను చైతన్యం చేసి చట్టసభల్లో బి.సి ల వాటా సాధించడం కోసమే మహా వీరుల స్ఫూర్తితో మహా పాదయాత్ర చేస్తున్నామని వారన్నారు. ఐకమత్యంగా పోరాడితేనే చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు, ప్రణాళికలు రూపొందించే చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా లేనందునే బి.సి లు వలసలు పోవడమే కాకుండా బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని వారన్నారు. దేశ స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ పోరాటం వరకు ఎన్నో పోరాటాల్లో కీలకపాత్ర పోషించిన బి.సి లు నేడు బి.సి ల కోసం జరిగే పోరులో లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బి.సి వీరులు పండుగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, ఉ.సా, శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న ల జన్మస్థలాలను సందర్శిస్తూ సాగుతున్న మొదటి దశ పాదయాత్రను ప్రజలు, ప్రజా సంఘాలు, పార్టీలకతీతంగా కలసి నడిచి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో బి.సి వాటా సాధించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత ఢిల్లీ వరకు బి.సి దండయాత్ర కొనసాగుతుందని అన్నారు. సకల సామాజిక రంగాల్లో సమాన వాటా దక్కాలంటే చట్టసభల్లో సమాన వాటా ద్వారానే సాధ్యమవుతుందని, అన్ని రాజకీయ పార్టీలు బి.సి నాయకులను జిల్లా స్థాయి నాయకత్వం వరకే పరిమితం చేస్తున్నారని, బి.సి లను అసెంబ్లీ, పార్లమెంటులల్లో అంటరానివారిగా చేశారని, చట్టసభల్లో బి.సి వాటా కోసం పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పనిలో బి.సి లు ఉండి ఎంతో శ్రమ చేస్తున్నప్పటికీ పాలనలో మాత్రం వాటా దక్కడం లేదని అన్నారు. ఎన్నో ఉద్యమ అనుభవాలు, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర కలిగిన బి.సి లు నేడు చట్టసభల్లో వాటా కోసం ఉద్యమించాల్సిన చారిత్రక అవసరం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ పటేల్, నాయకులు సింగారపు అరుణ, బుచ్చిబాబు, గడిపిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, సుజాత, విశ్వపతి, కుంట విజయ్ కుమార్, సూరారపు రమారెడ్డి, సుదర్శన్ తదితరులు పాదయాత్ర బృందంలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### 27 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన : శాసనసభ్యులు మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 47 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. తరగతి గదులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిగించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, ఇన్చార్జ్ ఎంపీడీవో సందీప్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దిర్శనపు కృష్ణమూర్తి, భైరబోయిన మహారాజ్,జీడి వీరస్వామి,విజయ్ పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వృద్ధుడి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో గత 24 సంవత్సరాలుగా వాచ్మెన్ గా ఎలాంటి లాభాపేక్ష లేకుండా విధులు నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి ముత్తయ్య (65) గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయాన గుండెపోటుతో మృతి చెందాడు.

## భువనగిరి ఎంపీ టికెట్ కోమటిరెడ్డి లక్ష్మికి కేటాయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



భువనగిరి పార్లమెంట్ టికెట్ కోమటిరెడ్డి లక్ష్మి కి ఇవ్వాలని జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సేవ చేస్తున్న కోమటిరెడ్డి లక్ష్మికి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలన్నారు. కోమటిరెడ్డి కుటుంబం పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు ఇటీవల కాలంలో కోమటిరెడ్డి బ్రదర్స్ వారి తల్లి అయిన సుశీలమ్మ పేరు మీద జనగాంలో అనాధ ఆశ్రమం ఏర్పాటు చేసి స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ పేదవారికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు.కోమటిరెడ్డి లక్ష్మికి టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తారని వారన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం లోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానం శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలఅంకురార్పణలో గురువారం మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# రూ. 20 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణంలోని ఇంటర్నేషనల్ హోటల్ వద్ద నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు వాహనాల తనికి నిర్వహించారు. తనిఖీ సమయంలో టీఎస్ 08 జె వై 0025 వాగనార్ కారులో అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని తనిఖీ చేయగా ఆవ్యక్తి బ్యాగ్ లో 2కే.జీ ల ఆల్ఫ్రాజోలం అనే మాదకద్రవ్యం లభించింది. సదరు వ్యక్తిని విచారించగా తన పేరు భవాని సింగ్ అని రాజస్థాన్ రాష్టంలోని నాగౌర్ జిల్లా లాడ్ను గ్రామవాసిగా తెలిపినాడు. ఈ మాదక పదార్థమైన ఆల్ఫ్రాజోలం ను కల్తీ కల్లు తయారీకై వాడటం జరుగుతుందన్నారు. దీనిని రాజస్థాన్ లోని ముఖేష్ సింగ్ నుంచి తీసుకుని వచ్చి హైదరాబాద్ కుకట్ పల్లికి చెందిన సుదర్శన్ కు అమ్మేందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.


ఈ సందర్భంగా కారు తనిఖీ సమయంలో సుదర్శన్ కారు (టీఎస్ 08 జే వై 0025 ) వదలి పరారీ అయ్యాడని తెలిపారు. అతనికి చెందిన వాగనార్ కారు ను, 20 లక్షల వరకు విలువ గల 2 కిలోల ఆల్ఫా జోలం మాదక ద్రవ్యంను స్వాధీనం చేసుకున్నట్లు నిజా మాబాద్ డివిజన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి తెలిపినారు. మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1985 ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి కార్యాచరణ నిమిత్తము ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కామారెడ్డిలో అప్పచెప్పడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో నిజామాబాద్ ప్రొహిబిషన్, ఎన్ఫోర్సుమెంట్ అధికారులు డి. చంద్రభాను నాయక్ ( సహాయక ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపింటెండెంట్ ), లు పి. స్వప్న, ఎ. వెంకటేష్, ఎస్సై లు యం. విక్రమ్ కుమార్, టి. నర్సింహ చారి, సిబ్బంది రాజన్న, హమీద్, ఉత్తమం, శివ, విష్ణు, అవినాష్, గంగారాం, లక్ష్మన్ పాల్గొన్నారు. అధికారులను సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

# తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై చీకటి మయం

- ఐమాక్స్ లైట్లు లేకప్రజలు బెంబేలు
- తక్షణమే ఐమాక్స్ లైట్లు వీధిలైట్లు అమర్చాలి
- పలుమార్లు వార్త వార్త కథనంలో వచ్చిన పట్టించుకోని వైనం

**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

తుంగతుర్తి పట్టణంలోని మెయిన్ రోడ్డు పై ఐమాక్స్ లైట్లు వెలగక చీకటి మయంగా మారడం గ్రామ ప్రజలు పాదాచారులు నడుస్తుండగా ఒకపక్క కుక్కలు మరోపక్క కోతులు వీధులలో గుంటలు మరోపక్క ద్విచక్ర వాహనాలకు వెళ్లడానికి కూడా మెయిన్ రోడ్డు పై గుంతలు ఏర్పడడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు, హైదరాబాదుకు వెళ్లే ప్రయాణదారులు రాత్రి నాలుగు గంటల సమయంలో ఆడవారు సెంటర్లో వెయిటింగ్ చేయాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు ఆ టైంలో మెడలో ఉన్న చైన్లు బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్తారని భయం తో ప్రజలు అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు,తక్షణమే ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని గ్రామంలోని మెయిన్ రోడ్డుపై వీధులలో వీధిలైట్లను అమర్చాలని



ఐమాక్స్ లైట్లు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు గత కొన్ని నెలల నుండి ఈ లైట్లు వేయకపోవడం దురదృష్టకరంగా గ్రామ ప్రజలు గగ్గులు పెడుతున్నారు.

## మేరుసంఘం ఆధ్వర్యంలో సీఎం, మంత్రి పొన్నం, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిలా చిత్రపటాలకు పాలాభిషేకం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన మేరు కులస్తులను. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల. బాన్సువాడ మేరు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని కామారెడ్డి జిల్లా మేరు సంఘం. గౌరవ అధ్యక్షులు కొత్తకొండ భాస్కర్అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏళ్లుగా మేరు కులస్తులు పనమే రూ. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం. అభినందనీయమన్నారు. మేరు. కులస్తుల చిరకాల స్వప్నాన్ని నిజం చేసిన సీఎం రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క. మంత్రి పొన్నం ప్రభాకర్. కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో.కామారెడ్డి జిల్లా. మేరు సంఘం. ఉపాధ్యక్షుడు. శీలం కోటి మహేష్. కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ. కండక్టర్ హనుమాన్లు. బాన్సువాడ మండల అధ్యక్షుడు వేటూరి హనుమాన్లు. ఉపాధ్యక్షుడు పెండ్యాల భాస్కర్. మాజీ అధ్యక్షులు. పెండ్యాల భాస్కర్ .కొత్తకొండ దేవదాస్. మండల కార్యదర్శి. రాచర్ల వారు వెంకటి. మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు మహేష్. పెండ్యాల సురేష్ కొత్తూరు సురేష్. విరాజ్ కార్ రమేష్. పెండ్యాల సాయిరాం. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## నేడే బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రత్యేక సమావేశం.. నూతన కార్యవర్గం ఎంపిక

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

మాజీ స్పీకర్, మాజీ మంత్రి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గం శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహం వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు బారాస మండల కార్యకర్తల ముఖ్య సమావేశం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల అనుసారం నిర్వహించనున్నట్లు బారాస వర్గాలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ సమావేశం అనంతరం బారాస బాన్సువాడ మండల, పట్టణ, నూతన కార్యవర్గాల ఎంపిక చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అందుకని బాన్సువాడ మండలం, పట్టణంలో గల బారాస నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పోచారం కుటుంబ సభ్యులందరూ సకాలంలో హాజరై కార్యకర్తల

## శ్రీ కనకదుర్గ దేవి ఆలయ ప్రాంగణంలో నేడు అన్నప్రసాద వితరణ మహోత్సవం..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయం పూర్తయి, పూజలందుకుంటూ శుక్రవారం నాటికి 21 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా అర్ధమండలి మహోత్సవ వేడుకలను ఉదయం 8 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా 60 కలుష జలంతో పంచామృత అభిషేకం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమాల- శంభు రెడ్డి దంపతులు హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం బాన్సువాడ అయ్యప్ప మాలాధారణ వ్యవస్థాపక పెద్ద గురుస్వామి బె జూ గం శంకర్ గారి మాతృమూర్తి కీర్తిశేషులు శ్రీమతి బెజుగం (తంబాకు) చంద్రమ్మ గారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహోత్సవం నిర్వహించబడుతుంది. అందుకని కలశానికి పేరు రాయించుకున్న భక్తులు కాలనీవాసులు ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మ భక్తులు హిందూ బంధువులందరూ సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన ప్రతి గౌడ కులస్తునికి గీత కార్మికుల లైసెన్స్ ఇవ్వాలని ఎక్సైజ్ సూపర్డెంట్‌కు వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

అర్హులైన ప్రతి గీత కార్మికుడికి గీత కార్మిక లైసెన్స్ ఇవ్వాలని జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మిక వృత్తిని నమ్ముకొని చాలా పేద కుటుంబాలు జీవనాధారాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. చాలామంది గౌడ కులస్తులకు గీతా కార్మిక లైసెన్సులు లేవని కావున అర్హులైన వారిని గుర్తించి గీతా కార్మికుల లైసెన్సులు జారీ చేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ నాయకులు మొగుళ్ళ రామా గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, సుక్క రవి గౌడ్ ,సుక్క నవీన్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పాపులర్ లారీ ట్రాన్స్ పోట్ కార్యాలయంను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామస్తుడు బేగరి కార్తీక్ కు సంబంధించిన పాపులర్ లారీ ట్రాన్స్ పోట్ ను దేశాయి పేట్ ఎస్ ఆర్ ఎన్ కె కాలేజ్ దగ్గర ఏర్పాటు చేసిన పాపులర్ లారీ ట్రాన్స్ పోట్ కార్యాలయం ను మాజీ శాసనసభ పతి, మాజీ మంత్రివర్యులు, బాన్స్ వాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , జహిరాబాద్ బి అర్ ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తో కలసి రిబ్బను కట్ చేసి పాపులర్ లారీ ట్రాన్స్ పోట్ కార్యాలయం ప్రారంభించారు.అనంతరం ట్రాన్స్ పోట్ కార్యాలయం యజమాని కార్తీక్ ను అభినందించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం మెదక్ డీసీసీబీ చైర్మన్ శివకుమార్, బాన్స్ వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేశాయి పేట్ మాజీ సర్పంచ్ శ్రావణ్, మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, దేశాయి పేట్ బిచ్కుంద ప్రశాంత్, బోర్లం బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం గ్రామ పెద్దలు పెట్లోళ్ల పర్వా రెడ్డి ,మంద శ్రీనివాస్, మన్నె చిన్న సాయిలు, డాక్టర్ సాయిలు, జోగోళ్ళ మోహన్, సయ్యద్ సులేమాన్, మన్నె నాగభూషణం ,పూజం జీవన్, జగ్గా ఆనంద్, కొత్తపల్లి సాయిలు,తదితరులు, పాల్గొన్నారు.

## మూడు కొత్త కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మంజూరు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంగ్రామానికి (3)కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌మంజూరు చేయించిన ఏనుగు రవీందర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే) కి ధన్యవాదాలు తెలిపిన బోర్లం గ్రామ రైతులు. గ్రామంలో గత 4 రోజుల క్రితందొంగలించబడిన (3)ట్రాన్స్ఫార్మర్లను త్వరగా ఇప్పించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ రైతుల పంట పొలాలు పొట్ట దశలో ఉన్నందున కాపాడడం తన కర్తవ్యంగా భావించి కామారెడ్డి కరెంట్ ఎస్. ఈ. తో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని (3)ట్రాన్స్ఫార్మర్లను గురువారం బోర్లం గ్రామంలోఉదయం పంట పొలాల వద్ద వాటిని బిగించారు ఏనుగురవీందర్ రెడ్డి బోర్లం గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ట్రాన్స్ఫార్మర్లు ఇప్పించినందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు రవీందర్రెడ్డికిప్రత్యేకధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమానికి ట్రాన్స్కో డిపార్ట్మెంట్ వాళ్ళు నిరంతరం 3 రోజులపాటుకష్టపడి త్వరగా బిగించినందుకు మా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, ఎస్ ఈ రమేష్ బాబు, డి ఈ కామేశ్వరరావు, ఏ ఈ అనిల్ కుమార్, లైన్మెన్ అంబర్ సింగ్,లైన్ ఇన్స్పెక్టర్అనిల్, కమ్మరిశ్రీపాల్ (యు యం) కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, బోర్లం గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్ , రైతుబంధు మండల్ డైరెక్టర్ పట్లోళ్ల దేవేందర్ రెడ్డి,మాజీఎంపిటిసి మన్నె విట్టల్, గొబ్బురు జనార్దన్ రెడ్డి, విట్టల్రెడ్డి, కమ్మరి, నర్సింలు,కమ్మరి గంగారాం, జామా మజీద్ ఎక్స్ సదర్ హైమద్, మజీద్ సెక్రటరీ సయ్యద్ మంజూరు,మంద సాయిలు, పోతరాజులింగం,గుజ్జరినాగరాజ్, మన్నెపెద్దసాయిలు, బుడ్డ సాయిలు, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## కోట దుర్గమ్మ బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పోచారం దంపతులు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని కోట దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో గురువారం మాజీ స్పీకర్ ,ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు బోనం ఎత్తుకొని, అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ బారాస నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, పిట్ల శ్రీధర్, గురు వినయ్ కుమార్ ,శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, కార్యనిర్వహక అధ్యక్షుడు ఉప్పరి లింగం, తో పాటు మాతాస్వాములు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
15-03-2024



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తనామున పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు రక్తనామున పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు పాలబోయిన సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ ఏ రకానికి చెందినదో తెలుసుకోవాలన్నారు. తద్వారా భవిష్యత్తులో బ్లడ్ గ్రూప్ ఏ వర్గానికి చెందినదో తెలుసుకోవాలని, తద్వారా భవిష్యత్తులో రక్తదాతగా ఆదుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. రక్త నమూనా పరీక్షకు సహకరించిన మొసర్ల శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి తోరణాల సుధాకర్, క్లబ్ సభ్యులు హరికృష్ణ, చింతల లక్ష్మీపతి, వెంకటరమణ, జైపాల్ రెడ్డి, దత్తాత్రి, సదాశివరెడ్డి, గ్రామ మాజీ వార్డు మెంబర్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి,ఆకుల లింగం, వెంకంపల్లి రాజేందర్,బొల్లిపల్లి రాములు,కుమ్మరి శ్రవణ్,రంగమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యనే గుంత, ఆదమరిస్తే అంతే..

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల గొట్టుముకుల మాందాపూర్ వెళ్ళు రోడ్డు మధ్యన గుంతపడి పాదచారులు ద్విచక్రవాహదారులు ఆ గుంతలోపడి ప్రమాదాల పలైన ఘటనలు యున్నాయి. అటువైపు వ్యవసాయదారులు నిత్యం పశువులమేతకొరకు పచ్చిగడ్డినిమోపులను తిసుకురావటానికి వెల్లి నెత్తిపై (తలపైన) రోడ్డుకు తీసుకు వస్తారు. ఇదిగమనించగా ఆదమరిస్తే అంతే అన్నట్లు అనుకోకుండా అందులోపడితే, కాలో చేయొచ్చు విరగడం కాయం. రొడ్డుకు ఇరువైపుల పంటపొలాలు యున్నాయి. ఆ ఏరియాలో కరెంట్ వెలుతురూ అసలేయుం డదు. ఇదిగమనించగా ద్విచక్రవాహనదారులు అందులో పడి ప్రమాదాల పాలైన సంగటలు యున్నాయని అటు వెళ్లె కర్శకులు తెలిపారు.అటువైపు ఎదురెదురుగా ఏదేని వాహనం వస్తే, కచ్చితంగా ఓ వాహనం అందులో పడాల్సిందే.మాక్లూర్ మండల కార్యాలయానికి, పోలీస్ స్టేషన్, నిజామాబాద్ పట్టనానికి, ధర్మారం, మాందాపూర్ గ్రామాలప్రజలు ఇదే రోడ్డు నుంచి రాకపోకలు సాగించాలి.కనుక పెద్దప్రమాదాలు జరుగకముందే సంబంధిత అధికారులు గుంతను పుడ్చాలని ప్రజలు , వాహనదారులు తెలిపారు.



# ప్రతిరోజు మహిళా దినోత్సవం జరుపుకునేలా చూడాలి

### మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రముఖ ప్రజా ప్రతినిధులు, అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ అయినప్పటికీ సమాజంలో మహిళలు ఆదర్శవంతులుగా నిలుస్తూ ప్రతిరోజు మహిళా దినోత్సవము జరుపుకునే విధంగా చూడాలని ప్రముఖ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆకాంక్షించారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతయ మహిళా దినోత్సవాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతూ కిరణ్, జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని ఎస్. కె. రసూల్ బి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, ఎం సి హెచ్ ఆర్ డి ట్రైనింగ్ కోఆర్డినేటర్ వసుంధర, స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, సి డబ్ల్యు సి చైర్మన్ సంపూర్ణ హాజరై మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో గౌరవం ఇవ్వాలని, అందరూ తమను తాము ముందుగా గౌరవించుకోవాలని ఆ తర్వాత అందరిని గౌరవించాలన్నారు. ప్రతిరోజు మహిళా దినోత్సవాన్ని జరుపుకునే విధంగా చూడాలని, మహిళలు తమను తాము తక్కువ అంచనా వేసుకోవద్దని, ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, మహిళలు చర్చల్లో పాల్గొని వారి నిర్ణయాలు తెలియజేయాలని కోరారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా అన్ని ప్రాజెక్టుల సిడిపివో లు, సూపర్వైజర్లు, ఆయాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త మొహరిల్ శ్రీనివాసరావు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ఎస్ఎల్ షాపింగ్ మాల్ యజమాని మొహరీల్ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ పాత బాలకృష్ణ గుప్తా తో కలిసి గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేస్తామన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఋణపడి ఉంటాం

### పద్మశాలి కార్పొరేషన్ తో పాటు భారీగా నిధులు ఇవ్వాలి

### అధ్యక్షుడు గుజ్జేటి వెంకట నర్సయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట నరసయ్య అన్నారు. పట్టణ పద్మ శాలీ సంఘం అధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అద్యక్షుడు గుజ్జేటి వెంకట నర్సయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీ సమాజాన్ని గుర్తించి కార్పొరేషన్ ఇచ్చిందున మంత్రి వర్గంలో ఆమోదం తెలిపినందున యావత్ పద్మ శాలీల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇందుకు కృషి చేసిన మంత్రులకు, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మా జనాభాను దృష్టిలో ఉంచుకొని భారీగా నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలిలు అంటేనే నేతన్నలని, బట్టలు నే, కట్టి అందరి ఆత్మగౌరవాన్ని పెంచే వృత్తిలో కొనసాగుతున్నామని, రెక్కాడితే గాని డొక్కాడని వారు ఎక్కువగా ఉన్నారని, పద్మశాలిలు ప్రస్తుతం చాలా ఇబ్బందుల్లో ఉన్నామని, కార్పొరేషన్ తో అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. నిధులు ఉంటేనే సాధ్యం అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు ఇచ్చి మా సామాజిక వర్గాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాకార్యదర్శి ఎనుగందుల మురళి, సహాయ కార్యదర్శులు బింగి మోహన్, కోశాధికారి కైరం కొండ విఠల్, సత్యపాల్, వేముల చక్రధర్, దేవిదాస్, మహిళ అధ్యక్షురాలు బల్ల లక్ష్మీ, వాసం జయ తదితరులు పాల్గొన్నారు.



## కల్కి చెరువులో పర్యటకులను వెక్కిరిస్తున్న బోటు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువులో గత ప్రభుత్వం లో అట్టహాసంగా ప్రారంభించిన లక్షలు వెచ్చించిన బోటు ప్రస్తుతం మూలాన పడి ఉండి ప్రజలకు నిరుపయోగంగా మారింది. కల్కి చెరువులో బోటు షికారు చేయాలని ఆశిస్తున్నప్పటికీ బోటు మూలన పడడంతో పర్యటకులు నిరాశ చెందుతున్నారు. ఒకరోజు కూడా బోటు పర్యాటకులకు అందుబాటులో లేకపోవడంతో ప్రజాధనం వృధా అయ్యింది. ఇప్పటికైనా సంబంధం అధికారులు స్పందించి బోటును అందుబాటులోకి తీసుకురావాలని బాన్సువాడ ప్రజలు, పర్యాటకులు, కోరుతున్నారు.

## వినాయక బావిపైపై కప్పు ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో గల వినాయక బావిపై పైకప్పు,చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గల వినాయకుల బావి సమీపంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటారని, ఆడుకునే సమయంలో బావి చుట్టూ గుమ్మిగుడి ఆడుకుంటున్నారని ప్రమాదకరంగా మారిన వినాయకుల బావికి చుట్టుపక్కల ఎలాంటి రక్షణ జాలి లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే బావి చుట్టుపక్కల కంచెను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మాజిథ్, సాయి, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం అక్కడికక్కడే వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలోని నేషనల్ హైవే పై రెడ్డిగూడెం సబ్ స్టేషన్ వద్ద రెండు కారులు ఎదురెదురుగా ఢీ కొట్టిన సంఘటనలో పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన అనంతారెడ్డి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.ఎదురుగా వస్తున్న కార్ డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి .పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీసీ డ్రైనేజి పనులు ప్రారంభించిన ఎంపీటీసీ

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

మాక్లూర్ మండల మదన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధి మదన్ పల్లి ఒడ్డెర కాలనిలో, ఎంపీటీసీ గోవురు ఒడ్డెన్న, గురువారం సీసీ డ్రైనేజి పనులను కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. ఈ పనులు ఎన్ ఆర్ ఈ జి ఎస్ 4 లక్షల రూపాయల నిధులతో పనులు చేపట్టినట్లు, ఎంపీటీసీ గోవురు ఒడ్డెన్న తెలిపారు.ఈ ప్రారంభ కార్యాక్రమములో ఈయనతోపాటు గ్రామపంచాయతీ సెక్రెట్రి మహేష్,మాజీ ఎంపీటీసీ స్వామి, మరియు హన్మాండ్లు, జి లింగన్న, గంగాధర్, లచ్చన్న, గ్రామ పెద్దమనుసులు పాల్గొన్నారు.



## కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, రామారెడ్డి ఎంపిపి నారెడ్డి దశరథ రెడ్డి గురువారం హైదరాబాద్ లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఉద్యమకారులు అయిన మీరు పార్టీ కోసం గట్టిగా నిలబడి పనిచేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పనిచేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గెలిచే విధంగా ప్రజల్లోకి కాంగ్రెస్ వైఫల్యాలు తీసుకెళ్లాలన్నారు. త్వరలోనే ఉద్యమకారులు అందరితో కలుస్తానని తెలిపారు. మీ ఆరోగ్యం ఎలా ఉందని మాజీ జెడ్పిటిసి అడుగగా బాగుందని తెలిపారు. ఇప్పటినుంచే గ్రామ గ్రామాన రైతులను కార్యకర్తలను ఏకం చేసి ప్రచారం నిర్వహించాలని కేసీఆర్ సూచించారు. వీరితో పాటు సోషల్ మీడియా ఇంచార్జ్ పోతుల లింగారెడ్డి పాల్గొన్నారు

TIMES OF VARTHA (15-03-24)_times of varha main (13-2).qxd 3/15/2024 5:58 AM Page 7



# సాలుర మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో సాలుర మండల లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, మాజీ ఎంపీటీసీ శంకర్, యువజన అధ్యక్షుడు రాజు, లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు శంకర్, కల్దుర్కి ప్రకాష్, బీహారి హన్మంత్, సిద్ధపూర్ అశోక్, జయరాం, సమ్మె శంకర్, అక్షయ్, రాజు, శివరాజ్, అర్జున్, ఉమ్మడి బోధన్ మండలాల లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం బెల్టు షాపులను నియంత్రిస్తాం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ డివిజన్ పరిధిలో మద్యం బెల్టు షాపులను నియంత్రిస్తామని ఎక్సైజ్ సీఐ పవన్ గౌడ్ తెలిపారు. మద్యం దుకాణాల యజమానులు సమయపాలన పాటించాలని వారికి సూచిం చారు. అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. దాబాలలో మద్యం సిట్టింగులు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కారల్ మార్క్స్141వ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కామ్రేడ్ కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి మార్క్స్ సిద్ధాంతాన్ని అందించాడని, ప్రపంచంలో మార్పులు సహజమని, సమాజం పురోగమిస్తుందని వివరించారని, శ్రామిక వర్గ సిద్ధాంత ప్రభావం వల్ల ప్యారిస్ కమ్యూన్‌లో రష్యాలో విప్లవం వచ్చిందన్నారు. ప్రపంచంలో హిట్లర్, రజాకార్ల దుర్మార్గులకు వ్యతిరేకంగా మార్క్స్ చెప్పిన సిద్ధాంత చైతన్యంతో పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దాసు, డివిజన్ కార్యదర్శి వేల్పూర్ భూమయ్య, జిల్లా నాయకులు భుమన్న, ఖాజా మొయినుద్దీన్, ప్రజాసంఘాల నాయకులు సాయి రెడ్డి, కృష్ణ గౌడ్, సాయినాథ్, సత్యం, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, పోషెట్టీ, మురళి, ప్రిన్స్, దేవస్వామి, గంగాధర్, సుప్రియ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్




మాక్లూర్ మండలం గంగరమందలో గురువారం బీజేపీ నాయకులుసీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసిపనులు ప్రారంభించారు. ఈ సందర్భంగాచిన్న రాజేశ్వర్ మాట్లాడుతూ ఆర్మూర్నియోజక వర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిప్రోత్సాహంతో ఎన్ నిధులద్వారా మంజూరైన 4 లక్షల పనులనుప్రారంభించడం జరిగిందన్నారు. రోడ్లు పనులుప్రారంభించిన అనంతరం కాలనీవాసులు, సభ్యులు, గ్రామ వీడీసీ సభ్యులుహర్షం వ్యక్తపరిచారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి గ్రామప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీ దేవన్న,ఎక్స్ సర్పంచ్ అనుగు గంగాధర్, ఆర్ ఏ ఈ శ్రీనివాస్, సెక్రెటరీ క్రాంతి, కాలనీవాసులు రాజేందర్, ఎర్రన్న,ప్రేమ్, డిష్ రాజు, పాల్గొన్నారు

# స్నానానికి వెళ్లి నీటిలో మునిగి యువకుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





స్నేహితులతో కలిసి కాల్వలో స్నానానికి వెళ్లి నీటమునిగి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన గోపరి నవీన్ (22)అనే యువకుడు తన మిత్రులతో కలిసి వడ్డేపల్లి శివారులోని నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ లో ఈతకు వెళ్ళాడు. కెనాల్ లో నీటి ఉధృతి ఎక్కివగా ఉండడంతో నవీన్ అకస్మాత్తుగా నీట మునిగిపోయాడు. దీంతో నవీన్ తో పాటు స్నానానికి వెళ్లిన అతని స్నేహితుడు భయ భ్రాంతులకు లోనై ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నవీన్ కోసం గాలించగా కొద్ది దూరంలో శవమై కనిపించాడు. మృతదేహాన్ని బయటకు తీసి విచారణ చేపట్టారు. మృతుని కుటుంబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడి**

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశం**

**విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే బడులలో కనీస సదుపాయాల కల్పన**

**జిల్లా కలెక్టర్ లతో సీ.ఎస్ వీడియో కాన్ఫరెన్స్**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టర్



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా అధికారులు వీ.సీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారన్నారు. గ్రామంలో 2, 3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలు కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని అన్నారు. కాగా, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం ఇత్యాది మౌలిక వసతులను అమ్మ పాఠశాల కమిటీల ద్వారా నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తయ్యేలా చూడాలని, జూన్ 10వ తేదీ లోపు వసతుల కల్పన పనులన్నీ పూర్తి కావాలని గడువు విధించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డి ఎం ఎఫ్ టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయాగౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావు, ఈ డి. ఎస్సీ కార్పొరేషన్ రమేష్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు శశికళ, నాగోరావు, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, ఏ డి. మైన్స్ సత్యనారాయణ, మెప్మా పీ.డీ రాజేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గుర్రాల సరోజినమ్మకు 2024 ఉమెన్ అచీవర్స్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ బోధన్ డివిజన్ గౌరవాధ్యక్షురాలు గుర్రాల సరోజినమ్మకు రాష్ట్ర ప్రభుత్వం ఉమెన్ అచీవర్ అవార్డును, లక్ష రూపాయల నగదును బహుకరించింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ అవార్డు, లక్ష రూపాయల చెక్కును రవీంద్ర భారతిలో నిర్వహించిన మహిళా దినోత్సవం ఉత్సవాలలో బహుకరించారు. గత అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనాధ శవాల అంత్యక్రియలకు, అద్దె ఇళ్లలో నివసించే వారి బంధువులు చనిపోయిన వారికి అంత్యక్రియల జరిపించుకోవడానికి ఆశ్రమాన్ని కల్పించే ధర్మస్థలిని వారు నిర్మించారు. తాను నివసిస్తున్న భవనాన్ని తన తనంతరం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్‌కు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు బహుకరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే వారికి నిరుద్యోగులకు పుస్తకాలను బహుకరించారు. పేద పిల్లలకు ఫీజులు కట్టడం వైద్య సహాయాన్ని అందించటం మల్లు స్వరాజ్యం ట్రస్టుకు జనరిక్ మెడికల్ హాల్ కోసం రెండున్నర లక్షలు వితరణ, కందకుర్తి లో ఆవులకు ఆశ్రయాన్ని కల్పించే విధంగా షెడ్డులను నిర్మించారు. ఈ విధంగా 84 సంవత్సరాల వయస్సులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ప్రతిగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉమెన్స్ అచివర్స్ అవార్డు తోపాటు లక్ష రూపాయలతో బహూకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ అరుదైన పురస్కారం అందుకున్న సరోజినమ్మను ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరం హుండీ లెక్కింపు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ప్రసిద్ధి గల శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరం హుండీ లెక్కింపు చేపట్టారు. దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం జిల్లా ఇన్స్పెక్టర్ కమల, ఈవో రవీందర్ గుప్తా, జేఏవో రాములు, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్నె హనుమంతరావు, పాలకమండలి, ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్, పోలీసు సిబ్బంది, పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో గురువారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల, ఈవో రవీందర్ గుప్తా, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్నే హనుమంతరావు లు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారికి కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ లెక్కింపులో మొత్తం 3లక్షల67వేల45 రూపాయలు, ఆర్జిత సేవలు, అభిషేకముల ద్వారా 4లక్షల 33వేల3వందల 48 రూపాయలు మొత్తం 8లక్షల 3వందల 93 రూపాయల ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు.

# ఎడపల్లిలో కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పేదింటి ఆడబిడ్డల వివాహం సందర్భంగా ప్రభుత్వం అందించే సాయంలో భాగంగా గురువారం ఎడపల్లిలో లబ్దిదారులకు షాదీముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈమేరకు ఎడపల్లి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 42మంది లబ్దిదారులకు తహసీల్దార్ ధన్వాల్, ఆర్ఐలు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి లక్ష ఒకవేయి ఒకవంద పదహారు రూపాయల చొప్పున మొత్తం 42మందికి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తహసీల్దార్ పేర్కొన్నారు.



# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం



అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, డయాలసిస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నా. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని డయాలసిస్ సెంటర్ లో అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్పత్రి సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకగా జరుపుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెల 2వ గురువారం కిడ్నీ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల ప్రాముఖ్యతను, మూత్రపిండ సంబంధిత ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కిడ్నీ దినోత్సవాన్ని 2006లో ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా రోగులందరు సౌకార్యాలు బాగునాయని సూపరిం టెండెంట్ కు, వైద్యులకు, ఇతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ రెడ్డి, డాక్టర్ మను, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
15-03-2024


## వెల్ నెస్ సెంటర్ లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టుల భర్తీకి ఎంబీబీఎస్ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

### వెల్ నెస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణవేణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలోని ఈజేహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టును పొరుగు సేవల పద్ధతిన భర్తీ చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన ఎంబీబీఎస్ ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వెల్ నెస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. నియామకం అయిన వారికి నెలకు రూ. 58,500 చొప్పున వేతనం చెల్లించబడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వైద్య మండలిచే గుర్తింపు పొందిన ఎంబీబీఎస్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా కేంద్రంలోని పాత నగర పాలక సంస్థ కార్యాలయం సమీపంలోని వెల్ నెస్ సెంటర్ లో సంబంధిత ధృవపత్రాలను జతపర్చిన దరఖాస్తులను అందజేయాలని మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి సూచించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కష్టపడి పని చేయాలి

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి

### వివిధ కులాల కార్పొరేషన్ ఏర్పాటుపై రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాల్సిన బాధ్యత ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ భవన్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమర్తి గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రితం ఆధ్వర్యంలో జిల్లా, నగర యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సంభాషించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ కులాల అభివృద్ధి కొరకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## టీఎస్ స్థానంలో.. ఇక టీజీ

మొదటి పేజీ తరువాయి)..




వెనక్కి తగ్గలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మళ్లీ టీజీ పేరుతో వాహన రిజిస్ట్రేషన్లు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 4న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ మేరకు తీర్మానం చేసింది. అదే నెల 20న ఈ అంశంపైనే ప్రత్యేకంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత తెలుపగా.. మార్చి 12న కేంద్ర రవాణా శాఖ గెజిట్ విడుదల చేసింది. అందుకు కొనసాగింపుగా గురువారం తెలంగాణ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా ప్రతిపాదిస్తూ గెజిట్ విడుదల చేసింది.

### కొత్త నెంబర్లు.. 'ఫ్యానీ'కి ఫుల్ గిరాకీ..

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 54 రవాణాశాఖ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఇప్పటివరకు ఏపీ రిజిస్ట్రేషన్ పేరుతో అన్ని రకాల వాహనాలు 70 లక్షలు ఉండగా.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన ఈ పదేండ్ల కాలంలో దాదాపు 92లక్షల వాహనాలు టీఎస్ పేరుతో రిజిస్టరయ్యాయి. ప్రస్తుతం ఈ వాహనాలు యథావిధిగా కొనసాగనున్నాయి. కొత్తగా రిజిస్ట్రేషనయ్యే వాహనాలకు మాత్రమే టీజీ పేరుతో నెంబర్లను కేటాయించనున్నారు. గురువారంతోనే టీఎస్ సిరిస్ పేరిట రిజిస్ట్రేషన్ క్లోజ్ చేశారు. ఇప్పటికే నెంబర్లు రిజర్వ్ చేసుకున్న వారికి మాత్రం ఈనెల 29 వరకు సమయం ఉంటుంది. నేటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు టీజీ 0001 కేటాయించనున్నారు. ఉదాహరణకు ఖైరతాబాద్ ఆర్టీఏ పరిధిలో చూసుకున్నట్టయితే.. టీజీ09ఏఏ0001 నెంబర్ రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగానూ ఆయా జిల్లాలకు కేటాయించిన కోడ్ సిరిస్‌తో రానున్నాయి. వాహన యజమానులు 0001 నుంచి 0999 వరకు నంబర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కాగా, మళ్లీ ప్రారంభ సిరిస్‌తో నెంబర్లు వస్తుండటంతో వచ్చే వారం పది రోజులు ఫ్యాన్సీ నంబర్లకు ఫుల్ గిరాకీ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ఆర్టీఏ ఖజానాకు సైతం భారీగా ఆదాయం సమకూరనుంది.

### ముఖ్యమంత్రికి ప్రత్యేక నెంబర్ కేటాయింపు?

టీఎస్ నుంచి టీజీగా మారుతుండటంతో అందరిలో ఆసక్తి కనిపిస్తోంది. ఇప్పటికే కొత్త వాహనాలు కొన్నవారు టీజీ నెంబర్ ప్లేట్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంతో ఆత్రుతతో ఉన్నారని, వందల సంఖ్యలో వాహనదారులు ఎదురు చూస్తున్నారని ఆర్టీఏ అధికారులు చెబుతు న్నారు. శుక్రవారం నుంచి టీజీగా వాహన రిజిస్ట్రేషన్లు ప్రారంభమవు తుండటంతో ఆర్టీఏ కార్యాలయా లకు వాహనాదారులు భారీగా తరలొచ్చే అవకాశాలున్నాయి. అయితే నెంబర్ల కేటాయింపు అంతా ఆన్‌లైన్‌లో జరుగు తుండటంతో ఇబ్బం దులు ఉండక పోవచ్చు. ఇప్పటికే సీఎంవో వర్గాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వరు కోసం టీజీ09 ఆర్ఆర్ 0009 పేరిట నెంబర్ రిజర్వ్ చేసుకునేందుకు కావాల్సిన దరఖాస్తు సమర్పించినట్టు సమాచారం. అందుకోసం ప్రభుత్వం త్వరలో ప్రత్యేక జీవో జారీ చేయనున్నట్టు తెలిసింది.

## అక్రమంగా మొరం త్రవకాలపై పోలీసుల దాడులు..

### జేసీబీలు, టిప్పర్లు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపి రెండు జేసీబీలు,ఐదు టిప్పర్లు స్వాధీనం చేసుకున్నారు. ఎడపల్లి మండలం జాన్కంపెట్ గ్రామ శివారులోని మక్తా ప్రాంతంలోని అలీసాగర్ లిఫ్ట్ వెనకాల అక్రమ మొరం తవ్వకాలు జరుగుతుందన్న సమాచారం మేరకు ఎడపల్లి పోలీసులు దాడులు చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా, వే బిల్లులు లేని 2జేసీబీలు,5మొరం టిప్పర్ లు సీజ్ చేసి , పోలీస్ స్టేషన్ కు తరలించారు.అక్రమ



మొరం తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణాపై ఉపేక్షించేది



లేదని ఎంతటి వారైనా కేసులు నమోదు చేస్తామని ఎస్సై విక్రమ్ హెచ్చరించారు.

## ఓటర్ల మనోగతం మారుతుందా?

మొదటి పేజీ తరువాయి)..

స్పష్టంగా కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆచితూచి బీఆర్ఎస్, కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందిన అగ్ర నాయకులకు సీట్లు కేటాయించి ఎన్నికల బరిలో దింపుతుంది. అధికారపక్షమైన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకునేందుకు ఆచితూచి అడుగు వేస్తుంది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపిక చేస్తున్న అభ్యర్థులను రాష్ట్ర స్కేటింగ్ కమిటీ కమిటీ ఆచితూచి ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి సిఫార్సు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ఎన్నికల కమిటీ సూచించిన పేర్లను ఆచితూచి పరిశీలించి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సర్వే చేయించిన అనంతరం, అవసరమైన చోట్లలలో ఫ్లాష్ సర్వే రహస్యంగా చేయించి పేర్లను ప్రకటించేందుకు కృషి చేస్తుందని తెలిసింది. ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ పార్టీ అంత ఆషామాషీగా తీసుకొకుండా పార్లమెంట్ ఎన్నికల బరిలో బలమైన అభ్యర్థులను బరిలో దింపుతుంది. అంతేగాక ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఏడు లేక నియోజకవర్గాలు ఉండటం, బరిలో దిగే ఒక సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రాథమిక వహిస్తున్నారు. వారందరూ రాహుల్ గాంధీ ప్రకటించే గ్యారటీలను ప్రజలు తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా కృషి చేస్తారా లేదా అన్న విషయాలపై కూడా ఫ్లాష్ సర్వే చేస్తున్నట్లు విశ్వసనీయమైన వర్గాల బోగట్ట. ఇదిలా ఉండగా గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారులు ఉన్న బిఆర్ఎస్ పార్టీ గత 3 నెలల రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ పొందకుండా ఓటమి పాలైన విషయం తెలిసిందే. వందరోజుల కాంగ్రెస్ పాలనలో అంతగా కుదుటపడినట్లు పరిస్థితులు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి, మరికొన్ని ప్రాంతాలలో అప్పుడే తాగునీటి కోసం మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పరిస్థితులలో ఆయా పార్లమెంట్ సెగ్మెంట్‌లో నెలకొని ఉన్న అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకొని అభ్యర్థులను గెలిపించుకోవాలన్న వ్యూహరచనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఆలోచనలకు పదును పెడుతున్నట్లు విశ్వసించిన సమాచారం. ఈ కోణంలోనే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బరిలో దింపే అభ్యర్థులను ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్ర నేతలు అధికార దర్పం కోసం అధికార పార్టీలో చేరుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో క్యాడర్ కలిగి ఉన్న టిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుచుకొని తమ అదృష్టాన్ని పరిష్కరించుకోనున్నదని పలువురు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని రెండు పార్లమెంట్ నియోజకవర్గం మూడు ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులను ప్రకటించుకోవడంలో ప్రయత్నాలు జరుపుతున్నారు. అందులో భాగంగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కోసం ముందస్తుగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పేరును ప్రకటించింది. బీసీ కార్డును ఉపయోగిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా,మండలాల వారీగా ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రచార భేరిని మోగిస్తుంది. కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో పేరు ప్రకటించేందుకు ముమ్మరంగా గత నెల రోజులుగా కసరత్తు చేస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు ఉండటంతో అంత సులువుగా అభ్యర్థుల పీఠముడి ఇవ్వడం సాధ్యం కాదు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం మాజీ పార్లమెంట్ సభ్యులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆయన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ఎంపీలుగా ప్రతినిధ్యం వహించినవారే, ఇప్పటివరకు టిపిసిసి అగ్రనాయకత్వం పరిగణలలో ఉన్న ఆశావాహుల జయాప జయాలపై రెండు దఫాలుగా సర్వే చేయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకే ఎమ్మెల్యే తన కూతురుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో సమాలోచనలు జరిపినట్లు విశ్వసనీయమైన సమాచారం. మరొకరు ఉమ్మడి నల్గొండ చెందిన సీనియర్ నాయకులు అతని శిష్యుడు కోసం అగ్రనాయకత్వంతో అడిగినట్లు తెలిసింది. ఈ నియోజకవర్గానికి ఎండు దఫాలుగా ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించిన వారిలో ఒకరు సూచించిన వారి పేరు నువ్వు కూడా రాష్ట్ర కేంద్ర నాయకత్వం సర్వే చేయించుకున్నట్లు తెలిసింది. అయితే ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన ఒక మాజీ ఎమ్మెల్యే ను బరిలో దింపితే ఫలితాలు ఎలా వస్తున్నాయి అన్న ఆలోచనలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఈ మధ్యకాలంలో ఫ్లాష్ సర్వే నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ను బరిలో దింపి బీసీ కార్డును నేపథ్యంలో భువనగిరి సెగ్మెంట్లలోని ఆలేరులో అతనికి ఫాలో పొందని, అదేవిధంగా మిగతా ఆరు నియోజకవర్గాలలో కూడా అతనికి అనుకూలంగా రా క్లాస్ సర్వే తన నివేదికను సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి అందజేసినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇంతవరకు అతని నుండి తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతాడన్న ప్రకటన రాకపోయినప్పటికీ కేంద్ర ఎన్నికల కమిటీ ఫ్లాష్ సర్వేలో అతను ముందడుగులో ఉన్నట్లు తెలిసింది. ఏది ఏమైనా తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జీ అయిన ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ సూచించిన వ్యక్తికే, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రస్తుత ఇన్‌చార్జ్, రాష్ట్ర క్యాబినెట్ మంత్రి ప్రతిపాదించిన వ్యక్తులకే భువనగిరి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ పార్టీ ఎలాగైనా భువనగిరి స్థానాన్ని కైవసం చేసుకునేందుకు బలమైన వ్యక్తి అన్వేషణలో ఉన్నది. వచ్చేంత పార్టీ అభివృద్ధి కూడా మాజీ బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యుదని, సమర్ధవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం కలిగిన అభ్యర్థి అన్వేషణ ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ప్రకటిస్తున్న గ్యారెంటీలకు గాని, కాంగ్రెస్ పార్టీ విశిష్టతను పెంచేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని బూత్ కమిటీలను గ్రామ కమిటీలను మండల కమిటీలను డివిజన్ స్థాయి జిల్లా స్థాయి కమిటీలను మమేకం చేస్తూ సమావేశాలు ఏర్పాటు చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనుమరుగైనట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్నారు. తను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఇంతవరకు జిల్లా, మండల, టౌన్, గ్రామ కమిటీల వేయడంలో ఘోరంగా ఆయన విఫలమైనట్లు కేడర్ ఆరపిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు చేస్తున్న కృషికి దీటుగా క్యాడర్లో చలనం లేకపోవడం నాయకత్వానికి ఆశ్చర్యం గొలుపుతున్నదని రాజకీయ వ్యూహకర్తలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థి విజయ కోసం ఇలా ఏడు నియోజకవర్గాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర వహిస్తున్న కాంగ్రెస్ నాయకత్వం ఎలా కృషి చేస్తుందో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి రాజకీయ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాల్సిందేనని పలువురు భావిస్తున్నారు. అధికార పార్టీలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అధికారాన్ని అనుభవించిన అభ్యర్థులు అధికారం కోసం పార్టీలో మారినప్పటికీ క్రింది స్థాయి కార్యకర్తలు వారికి ఓట్లు వేస్తారనే అన్న నమ్మకం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిందని. నేటి బడా రాజకీయ నాయకుల్లో అధికారం ఉంటేనే తమ మనగడ కొనసాగుతుందని అనుకోవడంలో తప్పేమీ లేదని, ప్రజలు 2000 లేక 3000 రూపాయలు తీసుకొని తమ ఓట్లన్నీ అమ్ముకోవడంతోనే ఇటువంటి పరిస్థితులు దాపురిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేటి రాజకీయ నాయకుల పరిస్థితులు గమనించినట్లయితే ఎండిపోయిన చెరువులో మీరు రాగానే కప్పలు చేరి బేక బికల సంగీతాన్ని వినిపిస్తూ ఆహ్లాదం పొందుతాయని, ఆ చెరువు వేసవికాలంలో ఎండిపోగానే నీళ్లు సమృద్ధిగా ఉన్న చెరువులో చేరిపోయేందుకు చేస్తున్న ప్రయత్నాలు రాజకీయ నాయకులు చేస్తున్న, చేరిపోతు, టికెట్లు పొందుతున్న వారి వ్యవహారం సరితూగుతున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదేమైనా మరికొన్ని నెలల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు జప్పింగ్ జపాంగలను ఎలా తమ ఓటు ఆయుధం ద్వార జవాబు ఇవ్వబోతున్నారో వేచి చూడాల్సిందే.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్‌కు నివాళులర్పించిన అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ )

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఆర్మూడ్ రిజర్వు విభాగం లో విధులు నిర్వహిస్తున్న వల్లే శంకర్ (పోలీసు కానిస్టేబుల్ : 1277) కు ఈనెల 12న టౌన్ 6 పి.యస్ పరిధి లోని ఎన్.ఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. తలకు గాయాలు కావడంతో హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సీరియస్ గా ఉండడంతో హైదరాబాద్ లోని కేర్ హాస్పటల్, బంజారహిల్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 13న మరణించారు. ఈ సందర్భంగా గురువారం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో పోస్టుమార్టం చేసి వారి కుటుంబానికి అప్పగించారు. ప్రభుత్వ హాస్పటల్ మృతదేహానికి నిజామాబాద్ అదనపు పోలీస్ డి.సి.పి ( ఎ.ఆర్) డి. శంకర్ నాయక్ పుష్పగుచ్ఛాలతో నివా ళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పల్లే శంకర్ 1990లో కానిస్టేబుల్ గా భర్తీ అయినారు. వీరికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఎ.ఆర్ ఎ.సి.పి కె. నాగయ్య, రిజర్వు ఇన్స్పెక్టర్ వెంకటి, ఆర్.ఎస్.ఐ దత్తు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 17 నుంచి 31వరకు డిఎస్‌సి పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం డిఎస్‌సికి ముందు టెట్ నిర్వహించాలని నిర్ణయించింది. 11,062 ఉపాధ్యాయ నియామకాలకు గత నెల 29వ తేదీన ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిఎస్‌సి రాయాలంటే టెట్ తప్పనిసరి కావడంతో మరోసారి టెట్ నిర్వహించాలని అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించిం ది. ప్రభుత్వ నిర్ణయంతో సుమారు 3 లక్షలమంది అభ్యర్థులకు ఊరట లభించనుంది. గురువారం విద్యాశాఖ టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చే సింది. మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్న ట్లు టెట్ చైర్మన్ తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 10 వరకు టెట్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అదే విధంగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ పరీక్షలను తేదీలను విద్యాశాఖ ఖరారు చేసింది. జూలై 17 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి మెగా డిఎస్‌సి కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత నోటిఫికేషన్ రావడంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సెప్టెంబర్ 5093 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిన ఆన్‌లైన్‌లో ద-రఖాస్తులు స్వీరించింది. అప్పట్లో 1.80 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వెంటనే ఎన్నికల కోడ్ రావడంతో డిఎస్‌సి పరీక్షలు వాయిదా వేసింది. దీంతో నిరుద్యోగ అభ్యర్థుల ఆశలపై నీల్లు చల్లినట్లైంది. ఎన్నికల రాగానే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మెగా డిఎస్‌సి వేస్తామని ప్రకటించి అధికారం చేపట్టిన మూడు నెలలలోపు 11,062 పోస్టులకు నోటిఫికేషన్ వేసింది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066